# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేదీ: 01-11-2017**

ఎక్కడా రూపాయి ఖర్చు పెట్టే అవసరం రాకుండా, ఆఫీసుల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా వ్యవసాయ భూముల క్రయ విక్రయాలకు సంబంధించి కొత్త విధానం తీసుకువస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి ముగుస్తుందని, జనవరి 1 నుంచి కొత్త పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పారు. కొత్త రికార్డుల ఆధారంగానే రుణాల మంజూరుతో పాటు, ఇతర బ్యాంకింగ్ వ్యవహారాల్లో పారదర్శకంగా రైతులకు స్నేహపూర్వకంగా సేవలు అందించాలని ముఖ్యమంత్రి కోరారు.

వ్యవసాయ శాఖ, స్టేట్ లెవల్ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి ప్రగతి భవన్ లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బ్యాంకుల్లో రుణాలు ఇచ్చే సందర్భంలో రైతుల నుంచి పాస్ పుస్తకాలు తీసుకుంటున్నారని, ఇకపై ఏ బ్యాంకులో కూడా పాస్ పుస్తకాలను తనఖా (కుదవ) పెట్టుకోవద్దని సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ జరిగినందున బ్యాంకుల వారీగా రుణమాఫీ పూర్తయినట్లు రైతులకు లేఖలు అందివ్వాలని సూచించారు. బ్యాంకుల్లో రుణాలు ఇచ్చే సందర్భంలో, తిరిగి చెల్లించే సందర్భంలో, రెన్యూవల్ చేసే సందర్భంలో అన్ని వివరాలు రైతులకు విడమరిచి చెప్పాలని కోరారు. రాష్ట్రంలో రైతులను సంఘటితం చేస్తున్నామని, వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నామని, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో కుడా సంస్కరణలు తీసుకువచ్చామని, బ్యాంకర్లు కూడా రైతులకు ఇతోధికంగా సహకారం అందించడానికి ముందుకు రావాలని సీఎం కోరారు. డి మానిటైజేషన్, జి.ఎస్.టి. ప్రభావంపై కుడా సీఎం వారితో చర్చించారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ రాజీవ్ శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.పి. సింగ్, ముఖ్య కార్యదర్శులు శ్రీ ఎస్. నర్సింగ్ రావు, శ్రీ పార్థసారధి, శ్రీ రామకృష్ణారావు, శ్రీమతి శాంతకుమారి, కార్యదర్శులు శ్రీమతి స్మితా సభర్వాల్, వ్యవసాయ శాఖ కమిషనర్ శ్రీ

జగన్ మోహన్, విప్ శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ గ్యాదరి కిషోర్, ఎస్.ఎల్.బి.సి. కన్వీనర్ శ్రీ యు.ఎన్.ఎన్. మాయియా, ఇతర బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**